www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 07 | జనవరి | 2026
పేజీలు : 8

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు సిఎం రేవంత్



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. జనవరి 18న ఎస్‌ఆర్‌అండ్‌బిజి ఎన్‌ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు గంటలకు ఖమ్మం చేరుకుంటారని ఖమ్మంలో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నట్లు హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా జరిగే సభకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని తెలిపారు. సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు.

# సిఎం మాటకు నో చెప్పిన సిపిఐ నేత

### -సిపిఐ వందేళ్ల ప్రస్థానం






ఒక సంక్లిష్టమైన సమయం అది తనకు సంబంధం లేని హత్యకు సంబంధించి అప్పటి అధికార పార్టీ కాంగ్రెస్ ఒత్తిడితో సిపిఐ నాయకునిపై కేసు నమోదు చేశారు. ఈ హత్య కేసుకు సంబంధించి తమ నాయకునికి ఏ సంబంధం లేకపోయినా హత్య కేసులో ముద్దాయిగా చేర్చడాన్ని సిపిఐ రాష్ట్ర నాయకత్వం నిరసించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయింది. అప్పటి ముఖ్యమంత్రి ముద్దాయి వచ్చి నన్ను కలిస్తే పేరు తొలగించే అంశాన్ని పరిశీలిస్తానని చెప్పగా పేరు తొలగింపు కోసం ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం లేదు నేను తప్పు చేయలేదు. అక్రమ కేసు ద్వారా నాకు శిక్ష వేయించాలనుకుంటే శిక్షకైనా సిద్ధపడతాను

మిగతా 2లో..

## ప్రజల పక్షాన నిలిచే పత్రిక ప్రజాపక్షం

-క్యాలెండర్‌ను విడుదల చేసిన పువ్వాడ



2 లో

## చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ సభ






సెంటర్ స్ప్రెడ్

-20న జాతీయ స్థాయి సెమినార్
-12న కవి సమ్మేళనం
-బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డి. రాజా
-ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం

# సిపిఐది పోరాట చరిత

-వందేళ్ల ప్రస్థానంలో ఎన్నో పోరాట విజయాలు
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




2 లో

# అందరి గురి ఆ కుర్చీపైనే..!

-అధిష్ఠానం అభయ హస్తం దక్కేదెవరికి..?
-అందరూ ఆప్తులే
-వర్గాలన్ని ఒకటవుతాయా
పుర పోరును జయిస్తారా..?



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపల్ రాజకీయాలు ఇప్పుడు ఒక్క కుర్చీ చుట్టూనే తిరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్న వేళ, అధికార పార్టీలో ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటమే దీనికి నిదర్శనం. చైర్మన్ పదవే లక్ష్యంగా రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయి. వార్డుల పోటీ కంటే కూడా చైర్మన్ కుర్చీ ఎవరి సొంతమవుతుందన్నదే ప్రధాన చర్చగా మారింది.

**అధిష్టానం అభయ హస్తం దక్కేదెవరికి...?**

సత్తుపల్లి రాజకీయాల్లో ఎమ్మెల్యే మాటే తుది నిర్ణయమన్న భావన పార్టీ వర్గాల్లో బలంగా ఉంది. ఆశావాహులంతా తమకే ఆశీస్సులు ఉన్నాయని ప్రచారం చేసుకుంటుండటం ఆసక్తికరంగా మారింది. ఎవరు నేరుగా, ఎవరు పరోక్షంగా అందరూ ఎమ్మెల్యేకు అత్యంత ఆప్తులమేనని చెప్పుకుంటున్నారు.ఈ నేపథ్యంలో అభయ హస్తం ఎవరి మీద పడుతుందన్నది ఇప్పుడు నియోజకవర్గ రాజకీయాల్లో హాట్ టాపిక్. అందరూ ఆయనకు ఆప్తులేఓసీ నుంచి చల్లగుళ్ళ నర్సింహారావు, వందనపు సత్యనారాయణ, మందపాటి ముత్తారెడ్డి, బీసీ నుంచి మహ్మద్ కమల్ పాషా, తోట సుజలరాణి గణేష్, దూదిపాల రాంబాబు, ఎస్సీ నుంచి ఎమ్మెల్యే కుటుంబం నుంచే ఒకరు బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుండగా ఏ వర్గాన్ని తీసుకున్నా ఒక్కో బలమైన పేరు వినిపిస్తోంది. ప్రతి వర్గం నుంచి ఒకరికి మించి అభ్యర్థులు ఉండటంతో పార్టీలో అంతర్గత పోటీ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం మాటల పరంగా ఐక్యత కనిపించినా, టికెట్ ప్రకటన తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందన్నది నాయకత్వానికి పెద్ద సవాలే.

**వర్గాలన్ని ఒకటవుతాయా...?**

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే వర్గాల సమన్వయం కీలకం. కానీ ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అసంతృప్తి స్వరాలు వచ్చే అవకాశం లేకపోలేదు. చైర్మన్ అభ్యర్థి ఎంపిక తర్వాత మిగిలిన వర్గాలను ఏక తాటిపైకి తీసుకురావడంలో నాయకత్వం ఎంతవరకు విజయం సాధిస్తుందన్నదే ఫలితాన్ని నిర్ణయించనుంది.

మిగతా 2లో..

# బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ

-సిపిఐ శత సంబరాల సభకు తరలి రండి
-సిపిఐ ప్రచార జాతలో నేతలు




2 లో

# సిఎం మాటకు నో చెప్పిన సిపిఐ నేత

(మొదటిపేజీ తరువాయి)

కానీ కేసు తొలగింపు కోసం ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం లేదని సున్నితంగా తిరస్కరించిన ఘటన ఖమ్మంజిల్లాలో 1976లో జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి వెంగళరావు కాగా ముఖ్యమంత్రి మాటను తిరస్కరించిన సిపిఐ నేత దొండపాటి వెంకయ్య. వివరాల్లోకి వెళితే.. 1976లో ఇప్పటి కొణిజర్ల మండలంలోని బస్వాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజంం గోపాలకృష్ణయ్యపై దాడి చేశారు. అప్పటికే అధికార పార్టీ అండ చూసుకుని గ్రామంలోని సిపిఐ కార్యకర్తలను పలు ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ గోపాలకృష్ణయ్యపై భౌతిక దాడికి దిగింది. ఆయన కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. గోపాలకృష్ణయ్య తీవ్రంగా గాయపడ్డాడన్న విషయం తెలుసుకుని చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు బస్వాపురం చేరుకున్నారు. సిపిఐ కార్యకర్తల పైన మరోసారి కాంగ్రెస్ దాడికి దిగడంతో ఇరు వర్గాల ఘర్షణలో పొసంగులపాటి కోటయ్య అనే కాంగ్రెస్ కార్యకర్త మరణించాడు. ఈ ఘటన జరుగుతున్న సమయంలో సిపిఐ జిల్లా నాయకునిగా ఉన్న దొండపాటి వెంకయ్య తిరుమలాయపాలెం సమితి పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. సిపిఐ నాయకులు రజబ్‌అలీ తదితరులతో కలిసి ప్రచార కార్యక్రమంలో ఉన్నారు. ఈ విషయం తెలిసి దొండపాటి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు బస్వాపురం వచ్చారు. హత్యతో ఎటువంటి సంబంధం లేకపోయినా దొండపాటిని ముద్దాయిగా చేర్చి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితో జరిగింది. ఈ విషయాన్ని పువ్వాడ నాగేశ్వరరావు నేతృత్వంలో అప్పటి సిపిఐ జిల్లా సమితి రాష్ట్ర పార్టీ ద్వారా ముఖ్యమంత్రి వెంగళరావును కలిశారు. వెంగళరావు తనను కలిసిన సిపిఐ నాయకులతో తనకు దొండపాటి వెంకయ్య తెలుసని మేమిద్దరం ఒకసారి జైలులో కలిసి ఉన్నామని ఆయన తెలిపారు. వెంకయ్య వచ్చి తనను కలిస్తే కేసు నుంచి తొలగించే అంశాన్ని పరిశీలిస్తానని సిపిఐ నాయకులకు హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని సిపిఐ నాయకులు వెంకయ్యకు తెలుపగా దొండపాటి దానిని సున్నితంగా తిరస్కరించారు. ఆ హత్యతో నాకు సంబంధం లేదు అది అక్రమంగా పెట్టిన కేసు దానిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా అవసరమైతే శిక్షకు కూడా సిద్ధమేనని ఆయన ముఖ్యమంత్రి సూచనను సున్నితంగా తిరస్కరించారు. ఈ ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. అంతేకాదు పొసంగుల పాటి కోటయ్య హత్య తర్వాత వి. వెంకటాయపాలెంలో పరుచూరి ఆదినారాయణ, లక్ష్మీ నారాయణ ఇద్దరు సోదరులను కాంగ్రెస్ పార్టీ హత్య చేసింది. ఈ రెండు హత్యలను పొసంగుల పాటి కోటయ్య హత్యతో ముడిపెట్టి రాజీకి అప్పటి కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నించింది. కానీ పొసంగులపాటి కోటయ్య హత్య కేసులో ఉన్న సిపిఐ కార్యకర్తలు మా కోసం వి. వెంకటాయపాలెం కేసు రాజీ పడాల్సిన అవసరం లేదని మేము శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాం. అదే సమయంలో లక్ష్మీ నారాయణ, ఆదినారాయణ లను హత్య చేసిన వారికి కూడా శిక్ష పడాల్సిందేనంటూ పట్టుబట్టారు. అప్పటి కార్యకర్తల్లో పార్టీ పట్ల ఉన్న అభిమానానికి, అంకిత భావానికి ఈ ఘటన ఓ నిదర్శనం. వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో కమ్యూనిస్టు ల త్యాగాలు, అంకిత భావానికి ఇటువంటి ఘటనలు ఎన్నో ఉదాహరణలుగా ఉన్నాయి. పార్టీయే ప్రధమంగా భావించి ప్రజల పక్షాన పోరాడి అశువులు బాసిన వీరులకు శత వసంతాల వేడుక ముగింపు సందర్భంగా నివాళులర్పిద్దాం.

-ప్రజాపక్షం/ఖమ్మం

# ప్రజల పక్షాన నిలిచే పత్రిక 'ప్రజాపక్షం'

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసే ఏకైక పత్రిక ప్రజాపక్షమని మాజీ శాసనమండలి, శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ప్రజాపక్షం 2026 క్యాలెండర్‌ను పువ్వాడ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా తీరు మారిందని మారిన పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుకను వినిపించే పత్రికలలో ప్రజాపక్షం ఒకటన్నారు. రానున్న కాలంలో ప్రజల ఆదరణతో ప్రజాపక్షం మరింత ముందుకు సాగాలని కోరారు. నిక్కచ్చి సమాచారానికి ప్రజాపక్షం వేదిక కావాలని పువ్వాడ సూచించారు. ఒక పక్క మతోన్మాదం మరో పక్క ఆర్థిక అంతరాలు పెరుగుతున్న పరిస్థితుల్లో మీడియా క్రియాశీలక భూమిక పోషించాలన్నారు. అభూత కల్పనలతో అస్పష్ట సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని ఈ తీరు మారాలని మీడియాకు ఈ సందర్భంగా పువ్వాడ సూచించారు. క్యాలెండర్ విడుదల కార్యక్రమంలో ఖమ్మం ఎడిషన్ ఇంచార్జి ఏనుగు వెంకటేశ్వరరావు, ఎడిటివి ఇంచార్జి టికె ప్రసన్నన్, స్టాఫ్ రిపోర్టర్ కె. ప్రసాదరావు, వైరా ఆర్‌సి ఇంచార్జి పి. కృష్ణార్జున్‌రావు, రిపోర్టర్లు నరేష్ పాల్గొన్నారు.

# అందరి గురి ఆ కుర్చీపైనే..!

(మొదటిపేజీ తరువాయి)

పుర పోరును జయిస్తారా...?

సత్తుపల్లి మున్సిపాలిటీలో సుమారు 25 వేల మందిఓటర్లుండగా అధికార పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నా, ప్రతిపక్షం కూడా అంతర్గతంగా సిద్ధమైందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గ్రామీణ రాజకీయాల మాదిరిగా వ్యక్తిగత ప్రభావం, సామాజిక సమీకరణలు మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ పోరు కేవలం పార్టీ ప్రతిష్ఠకే కాదు, భవిష్యత్ రాజకీయ సమీకరణలకు కూడా దిశానిర్దేశం చేయనుంది. సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావు. ఇవి నాయకత్వ బలం, వర్గాల సమన్వయం, వ్యూహాత్మక నిర్ణయాల పరీక్ష. అందరి గురి ఒకే కుర్చీపై ఉన్న వేళ, ఆ కుర్చీ ఎవరి చేతికి దక్కుతుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

# నేడు ఖమ్మంలో కేటీఆర్ పర్యటన



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఖమ్మంలో బుధవారం పర్యటించనున్నారు. ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సర్పంచులు, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ లు పాల్గొనున్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేటీఆర్ పర్యటించనున్నారు. అక్కడ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్‌లను సన్మానించనున్నారు.

# సిపిఐది పోరాట చరిత







ప్రజాపక్షం/ అశ్వారావుపేట : పేదల పక్షాన దేశంలో పోరాడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. సోమవారం అశ్వారావుపేటలోని బస్టాండ్ సెంటర్లో సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రచార జాతా కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సయ్యద్ సలీం అధ్యక్షతన జరిగిన సభనుద్దేశించి ఆయన మాట్లాడారు. వందేళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ పేద మధ్య తరగతి రైతు కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ఈ ప్రాంతంలో నైజాం భూస్వామిక జమీందారు వ్యవస్థలపై అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎందరో మహానుభావులు పేదల పక్షాన పోరాడి అమరులైన సందర్భాలను గుర్తు చేశారు. అమరజీవిలతో పాటు అనేక మంది పోరాటాలను నిర్వహించి వేల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టిన ఘనత సిపిఐకి ఒక్కదానికే ఉందన్నారు. ఈ ప్రాంతంలో వేలాది మంది నిరుపేదలు కనీసం నివాసం ఉండేందుకు చోటు లేక ఇబ్బందులు పడుతుంటే వేలాది మంది నిరుపేదలకు ఇళ్లస్థలాలు చూపించారని తెలిపారు. కొందరు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికే లేకుండా చేద్దామనుకొని కాలగర్భంలో కలిశారన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు ప్రజల గుండెల్లోనే ఉంటుందన్నారు. జరగబోయే మున్సిపాల్టీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిత్యం ఇచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రజలు కూడా కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని సూచించారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు దేశ విదేశాల నుండి అనేక మంది కమ్యూనిసుట పార్టీ యోధులు పాల్గొంటారని, ఈ ప్రాంతం నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముగింపు సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఆటపాటలు, నృత్యాలు చేస్తూ సిపిఐ చరిత్రను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు గన్నిన రామకృష్ణ, విజయ్, సత్యవతి, పి.జలాల్, మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ మంజాను వినియోగించాలి

-ప్లై గ్రీన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సంక్రాంతి సందర్భంగా ఎగురవేసే పతంగులకు కాటన్ మంజాను మాత్రమే వినియోగించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ తో కలిసి తెలంగాణ అటవీశాఖ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లై గ్రీన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, ఎఫ్‌డివో మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత ఛాలెంజ్‌లో బ్లూమింగ్ మైండ్స్ విద్యార్థిని ప్రతిభ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సిబిఎస్ఈ నిర్వహించిన ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ పోటీలలో బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని షేక్ అజీమ కౌసర్ ఉత్తమ ప్రతిభ చూపి 77వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి. అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సిబిఎస్ఈ విజయవాడ రీజియన్‌లో టాప్ 100 ర్యాంకులలో తమ పాఠశాల విద్యార్థిని స్థానం సాధించడం చాలా గర్వకారణమన్నారు. విద్యార్థినిలోని గణిత ప్రతిభ, క్రమశిక్షణ, నిరంతర కృషి వల్లనే ఇది సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. 77వ ర్యాంకు సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసిందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాలలో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థిని షేక్ అజీమ కౌసర్‌తో పాటు విజయానికి కారణమైన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ

ప్రజాపక్షం/కారేపల్లి : భారత గడ్డపై శత వసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. శత వసంతాల ముగింపు బహిర్గ సభ జనవరి 18వ తేదీన జరుగుతున్న నేపథ్యంలో బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా జాతీయ బృందం మంగళవారం కారేపల్లి మండలంలోకి చేరుకుంది. చీమలపాడు గాదెపాడు మీదుగా కారేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ జాతని ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ 1925 కాన్పూర్లో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐనే అన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అండగా నిలుస్తూ విద్యార్థి యువజన కార్మిక రైతు ప్రజా కళాకారులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరాటాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. సంపద ప్రజలందరికీ సమానంగా పంచబడాలన్నదే సిపిఐ లక్ష్యమని సమ సమాజ స్థాపనకు ఎటువంటి త్యాగాలకైనా వెనకడుగు వేయని పార్టీ సిపిఐ అని తెలిపారు. జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు 40 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు 29 రాష్ట్రాల నుండి పార్టీ కార్యకర్తలు ఈ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ జాతకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, సీతామహాలక్ష్మీ నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి బృందం ఆటపాటలతో ప్రజలను చైతన్యపరుస్తూ యాత్ర కారేపల్లి మండలంలో కొనసాగింది. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు రాయల రామారావు, వీరు నాయక్, వెంకట్‌రెడ్డి, సయ్యద్ జానీ, పోతనబోయిన రవి, అమీర్ జానీ, పార్టీ అనంతరామయ్య, దుద్దుకూరు వెంకటేశ్వర్‌రావు, బొమ్మగాని మహేష్ బాబు, సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ ఆరోపణలు అర్ధరహితం

ప్రజాపక్షం/రఘునాథపాలెం : కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అర్ధరహితమని ఇటువంటి చిల్లర రాజకీయాలను మానుకోవాలని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దీప్లానాయక్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కుల నాగేశ్వరరావు లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో కొంటెముక్కుల శ్రీనివాసరావు మిర్చి పంటపై గుర్తు తెలియని వ్యక్తులు కలుపు మందును పిచికారి చేస్తే దానికి కారణం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులంటూ బిఆర్ఎస్ నాయకులు చిత్రీకరిస్తున్నారని వారు తెలిపారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. రైతుల పంటను నష్టపరిచే నీచమైన పనిని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించదని వారు తెలిపారు.ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు తాతా రఘురాం, చెరుకూరి పూర్ణచందర్‌రావు, బాతుల సుధాకర్, చంద్రకాని లింగయ్య, నాగులమీరా తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలలు నోటిఫికేషన్‌కు పటిష్ట కార్యాచరణ

**-చిత్తడి నేలలు పరిరక్షణతో పర్యావరణానికి మేలు**
**-సమావేశంలో అదనపు కలెక్టర్**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** చిత్తడి నేలలు నోటిఫికేషన్‌కు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వెట్‌ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ తో కలిసి పాల్గొన్నారు. వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా అటవీ అధికారి వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీలో వెట్‌ల్యాండ్ పరిమితి, జోన్ అవుట్ ఏరియా స్పష్టంగా తెలిసేలా సర్వే డిపార్ట్‌మెంట్ సహకారంతో కో ఆర్డినేట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ గ్రామాల్లో చిత్తడి నేలల పరిధిలో వచ్చే పట్టా భూముల సర్వే నెంబర్లు స్పష్టంగా తెలిసేలా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలల నోటిఫికేషన్ ద్వారా భూయాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని యాజమాన్యాలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చిత్తడి నేలల్లో కొన్ని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందన్నారు. నీటివనరుల ఎఫ్‌టిఎల్‌లో పట్టా భూములు ఏమైనా ఉంటే వరద లేని సమయాల్లో మాత్రమే వ్యవసాయం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. జిఐఎస్ కో ఆర్డినెట్స్ ఏర్పాటు చేసిన తర్వాత వెట్‌ల్యాండ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎంపిడివో సమన్వయం చేసుకుంటూ గ్రామసభ నిర్వహించి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ మాట్లాడుతూ వెట్‌ల్యాండ్ గుర్తింపు సంరక్షణ కోసం జిల్లా వెట్‌ల్యాండ్ కమిటీ కలెక్టర్ ఛైర్మన్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చిత్తడి నేలల జోన్ ఆఫ్ ఇన్ఫ్ల్యులేషన్ భూముల్లో ఎటువంటి ల్యాండ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, రెసిడెన్షియల్ నిర్మాణాలు, నూతన పరిశ్రమల ఏర్పాటు అనుమతించరని, పశువుల మేతకు, ఐదు కమ్యూనిటీ ఫిషింగ్ కార్యక్రమాలకు, స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, ఎఫ్‌డివో మంజుల, తహసీల్దార్‌లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పేరు ట్యాగ్‌లైన్ సూచించండి



**-నాలుగు వేలు బహుమతి గెలుచుకోండి**
**-వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్తపేరు, లోగో ఏర్పాటు**
**-అదనపు కలెక్టర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్తపేరు ట్యాగ్‌లైన్ సూచించి నాలుగు వేల రూపాయల బహుమతి గెలుచుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ తో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్కు పబ్లిక్ కాంపిటిషన్ గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెలుగు మట్ల అర్బన్ పార్కుకు కొత్తపేరు, ట్యాగ్‌లైన్, అధికారిక లోగో తయారు చేయాలని అటవీశాఖ నిర్ణయించిందని ఇందులో భాగంగా పబ్లిక్ కాంపిటిషన్ చేపడుతున్నట్లు తెలిపారు. జనవరి 10 నుంచి 20 వరకు పబ్లిక్ కాంపిటిషన్ ఉంటుందని ఆసక్తి గల వారు వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్త పేరు, ట్యాగ్‌లైన్ సూచించాలని తెలిపారు. విజేతలకు నాలుగువేల రూపాయల బహుమతి లభిస్తుందని తెలిపారు. అలాగే వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్త అధికారిక లోగో డిజైన్ చేసిన వారికి నాలుగు వేల రూపాయల బహుమతి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. జెడ్పిసిఈవో దీక్షారైనా, ఎఫ్‌డివో మంజుల, తహసీల్దార్‌లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న ఏజెంట్లతో మోసపోతున్న రైతులు..!

**-డబ్బులు కోసం పడిగాపులు**
**-రైతులకు తప్పని కష్టాలు**
**-ఏజెంట్ల మోసాలపై చర్యలు తీసుకోవాలి**
**-ఏజెంట్లపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు?**





**ప్రజాపక్షం/వైరా:** మొక్కజొన్న ఏజెంట్ల మోసాలతో ఆరుగాలం పంట పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పండించిన పంట అమ్మిన డబ్బులు కోసం ఏజెంట్ల ఇళ్ల చుట్టూ చెప్పులు అరిగే వరకు తిరుగుతున్నారు. దళారుల దగాలో మొక్కజొన్న రైతు చిత్తు అయిపోతున్నాడు. ఆరుగాలం పంటలు పండించిన రైతులు పంట చేతికొచ్చిన తర్వాత అమ్మిన పంటకు డబ్బులు రాక అప్పులు తీరక తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. రకరకాల కంపెనీల పేరుతో మొక్కజొన్న విత్తనాల కంపెనీలు గ్రామాల్లో రైతుల వద్దకు ఏజెంట్లను పంపించి ఏజెంట్ల ద్వారా రైతులకు విత్తన దిగుబడి గురించి చెప్పి సాగు చేపించిన తర్వాత పంట చేతికి రావడంతో ఆ ఏజెంట్ల ద్వారానే పంటను అమ్మిన రైతులకు వర్షాభావం తప్పడం లేదు. మాయమాటలు చెప్పిన ఏజెంట్లు రైతులను మోసం చూస్తూ డబ్బులు ఇవ్వకుండా సెల్ ఫోన్‌లు స్విచ్‌ఆఫ్ చేయడం, కొంతమంది లిఫ్ట్ చేయకపోవడం, మరి కొంతమంది ఇళ్ల వద్దే ఉండకుండా రైతు పండించిన మొక్కజొన్నలకు వచ్చిన డబ్బులను వారి వద్ద ఉంచుకొని జలసాలకు పాల్పడుతూ ఆరుగాలం పంట పండించిన రైతుకి కన్నీరు తెప్పిస్తున్నారు. కొణిజర్ల మండలంలో పెద్ద ఎత్తున ఏజెంట్లు మొక్కజొన్న కంపెనీల పేరుతో రైతులను మోసం చేస్తూ ఆరుగాలం పండించిన పంటలను వారి కష్టాన్ని దోచుకుంటున్నారు. జిల్లాలో మొక్కజొన్న కంపెనీల ఏజెంట్ల మోసం పెద్ద దందా అనే చెప్పవచ్చును. ప్రతిఒక్కరూ ఈ ఏజెంట్ల దందాలో మోసపోతూ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకు ఈ పరిస్థితి రైతు ఎన్ని రోజులు మోసపోవాలి, ఎన్ని రోజులు నిద్రలేని రాత్రులు గడపాలి. దళారులు మోసానికి అడ్డుకట్టపడేది ఎప్పుడు. ఇటీవల కాలంలో కొందరు రైతులు మొక్కజొన్న ఏజెంట్ల మోసాలతో చావు వరకు పోయి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కొంతమంది రైతులు పండించిన పంట అమ్మిన తర్వాత డబ్బు రాకపోవడంతో భార్య పుస్తెలను సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న దళారులపై కఠినచర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం అధికారులను ఆదేశించి గ్రామాల్లో రైతులకు ఎవరైతే మొక్కజొన్న ఏజెంట్లు డబ్బులు ఇవ్వడం లేదో వారిలో ధైర్యాన్ని నింపి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేవిధంగా వ్యవసాయశాఖ అధికారులు కూడా ముందుకు రావాలని కొంత మంది ప్రజలు కోరుతున్నారు. కొణిజర్ల మండలంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న ఏజెంట్లు రైతుల కష్టాలను దోచుకుంటున్నారు. ఏన్కూరు, తల్లాడ, వైరా, కొణిజర్ల మండలాల్లో మొక్కజొన్న రైతులను మోసాలను చేస్తున్నారు. ఇలాంటి మోసగాళ్ల బారి నుండి డబ్బులను రైతులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున రైతులు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. మరి కొంతమంది ఫిర్యాదులు చేయడానికి కూడా సిద్ధమవుతున్నారు.

# సిపిఐ శతాబ్ధి వేడుకలను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం నగరంలో ఈనెల 18న నిర్వహించనున్న సిపిఐ శాతాబ్ధి వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల అవేర్ కాలనీ, నారపొంగుబజార్, శాబాదు నగర్‌లో విజయవంతానికై సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సిపిఐ 100 సంవత్సరాల వేడుకను చూసే అవకాశం దక్కడం మనకేంతో గర్వకరాణంగా పేర్కొన్నారు. ఈ చరిత్రత్మక ఘూటాన్ని వీకించేందుకు ప్రతి ఒక్కరూ తరలివెలదామన్నారు. ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలను ధరించి కథం తొక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి రాము, శాబాదు పెద్ద సైదిరెడ్డి, చిన్న సైదిరెడ్డి, పొలంపల్లి ప్రభాకర్, లగిశెట్టి రమేష్, బూరెల రాము, నారపొంగు శ్రీను, పాల్వాయి యోబుకుమార్, పానమాకులు కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం సందర్శన



**ప్రజాపక్షం/వైరా:** సోమవరంలోని వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో మంగళవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వేణుమాదవ్ సందర్శించి సిబ్బంది హాజరు పరిశీలించారు. అనంతరం వైరా బాలాజి నగర్‌లో పాత తండాలోని సబ్ సెంటర్ బిల్డింగ్‌లో జరుగుతున్న ఆషాడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎన్‌సి రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ డెలివరీలు ఎన్‌సిడి, స్క్రీనింగ్‌లలో ఆశాలు, ఏఎన్‌ఎంలు ఎచీవ్ అయ్యేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ బాలక్రిష్ణ, సిహెచ్‌వో మంగతాయి, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు , ఆశాలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు యూనీఫాం పంపిణీ



**ప్రజాపక్షం/చింతకాని :** రాఘవాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంగళవారం యూనీఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కాంపల్లి కోటమ్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అంగన్ వాడీ చిన్నారులకు సైతం డ్రెస్ కోడ్ పెట్టి పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు.గర్భిణీలకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాహారం సకాలంలో సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఫ్రీ స్కూల్ తర్వాత చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అబ్బూరి మహేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, గ్రామస్థులు దొబ్బల బేబీ, సుజాత,నిర్మల,వడ్డెకల్పన,అర్చన,మహేశ్వరి,లక్ష్మీ ,పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యంలో ఆశాల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/చింతకాని :** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఆశా కార్యకర్త పాత్ర కీలకమని చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యసేవలందించడంలో ఆశాల సేవలు ఇంకా విస్తృతం చేయాలన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే భట్టి విక్రమార్క కృషితో 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించడంతో పాటు త్వరలోనే అంబులెన్స్ సౌకర్యం కల్పించేలా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి సమస్యలు తీసుకువెళ్ళి పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలు సర్పంచ్ మనోహర్ బాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్, సైపర్‌వైజర్లు వీరేందర్, కృష్ణారావు, సిరాజ్ , ఏఎన్‌ఎంలు పద్మ, జయమ్మ, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ షాపులు తనిఖీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ, మండలంలో రేషన్ షాపులను సివిల్‌సప్లై అధికారులు ఏకతాటిగా ఒకేసారి అన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ షాపులోని స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సివిల్‌సప్లై డిటీ మెచ్చా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సన్నబియ్యం సక్రమంగా సరఫరా అవుతున్నాయా లేదా అక్రమ రవాణా ఏమైనా జరుగుతుందా అని విచారణ చేపట్టారు. అదేవిధంగా రేషన్ షాపుల వద్ద లబ్దిదారులను సన్నబియ్యం సక్రంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

## 15వ బెటాలియన్‌లో ఘనంగా ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్ - 2026






**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని 15వ బెటాలియన్ బి గంగారంలో ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్ 2026ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐ.ఏ.ఎస్ హాజరై క్రీడా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఉద్యోగ ఒత్తిడిని తగ్గించడంలో క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి ఆటల ద్వారా సిబ్బందిలో ఉత్సాహం, స్పూర్తి పెరుగుతాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతు ఎంతో ఆకట్టుకుందని, క్రీడా స్ఫూర్తితో వారు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసీపీ వసుందర యాదవ్ , కమాండెంట్ యన్. పెదబాబు , అడిషనల్ కమాండెంట్ ఏ అంజయ్య, అసిస్టెంట్ కమాండెంట్ యస్. శ్రీధర్ రాజా, బి. వేణు గోపాల్ రెడ్డి ఏవో వి. అశోక్ కుమార్ , ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ప్రజా బాట




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, వాచా నాయక్ తండ గ్రామాలలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి డి ఈ రాములు మాట్లాడుతూ గ్రామ విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని తగిన సూచనలను తెలియపరిచారు. విద్యుత్ ప్రమాదాలపై నివారణ భద్రత నియమ నిబంధనలు పాటించాల్సిన విధానాలు విద్యుత్ వినియోగంలో పొదుపు జాగ్రత్తలు ప్రజలకు విద్యుత్ సేవలో మరింత మెరుగ్గా ఉండేందుకు సురక్షితంగా అందించడమే లక్ష్యంగా ఈ ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ రామారావు, ఏఈ కే మహేంద్ర బాబు, గ్రామ గౌరవ అధ్యక్షులు కాటమనేని వెంకటేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గం, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## పాలనలో పట్టాదారులు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గాలలో ముగ్గురు పట్టాదారులు ఎన్నికయ్యారు. చిన్న కోరుకొండి బూదాటి గీతారెడ్డి పీజీ ,లక్ష్మీ పురం రవీంద్ర డిగ్రీ, గోకారం గుగులోతు శ్రీను డిగ్రీ, చెన్నూరు జినుగు శ్రీనివాసరావు డిగ్రీ చదువులను పూర్తిచేసుకుని నూతనంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పట్టాదారులు నూతన పాలకవర్గంలో పరిపాలనకు అడుగుపెట్టారు. పరిపాలనలో మెరుగైన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదు సంవత్సరాలలో నెరవేర్చేందుకు కృషి చేస్తామని అంటూ గెలుపొందారు. సరైన సమయంలో ప్రజలకు అవసరమైన హామీలను నెరవేరుస్తామని విద్యావంతులు ప్రజలకు హామీలు ఇచ్చారు. మరికొందరు 10వ తరగతి లోపు, మరికొందరు ఓపెన్ ఇంటర్ డిగ్రీ చదువులను పూర్తి చేసుకొని మరికొందరు నిరక్షరాశులుగా నూతన పాలకవర్గంలో రాజ్యాంగబద్ధంగా పాలనను న్యాయమైన పాలనను అందిస్తామంటూ ప్రజలకు డిసెంబర్ 17వ తేదీన వాగ్దానాలు చేశారు.

## సిపిఐ నాయకులు చంద్రయ్య మృతి



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు మండలం ఇల్లందు పట్టణానికి చెందిన సిపిఐ పార్టీ నాయకులు జుజూరి చంద్రయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాసరావు, ఏఐటియూసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపులతో కాదు.. గుంపుగా పోతేనే..!

-వార్డుల్లో వర్గాలుగా కాకుండా ఒక్కటైతే గెలుపు సునాయాసం
-పథకాలను వివరించాలి... చేసిన పనిని చూపించాలి
-ప్రజలకు మరింత చేరువ కావాలి
-మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు అంత ఈజీ కాదు
-అధికార, ప్రతిపక్ష పార్టీల్లో మొదలవుతున్న టెన్షన్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాబోయే మున్సిపల్ ఎన్నికల అధికార ప్రతిపక్ష పార్టీలకు అంత ఈజీగా ఉండవని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రూపులుగా విడిపోయి రాజకీయాలు చేయడం కాకుండా, గుంపుగా ఒకటై ప్రజల్లోకి వెళ్తేనే ఏ పార్టీకైనా విజయం సొంతమవుతుందని, వార్డులలో వర్గాలుగా చీలిపోకుండా, ఐక్యతతో పనిచేస్తేనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని, వార్డు సభ్యుల గెలుపు ఈజీ అవుతుందని మేధావులు అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన కార్యాచరణపై ఇప్పటికే అధికార, ప్రతిపక్ష పెద్దలు నాయకులు కార్యకర్తలకు స్పష్టతనిచ్చారు. ఇప్పటివరకు అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరంగా చెప్పాలని, కేవలం మాటల్లో కాకుండా చేసిన అభివృద్ధి పనులను కళ్లకు కట్టినట్లు చూపించాలని సూచించారు. ప్రజలకు చేరువ కావడం ద్వారానే విశ్వాసం పొందుతారని, అదే విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా వార్డుల స్థాయిలో ఉన్న అంతర్గత భేదాలను పక్కన పెట్టి, పార్టీ ప్రయోజనాలే ప్రధానంగా పనిచేయాలని పిలుపునిచ్చినట్లు సమాచారం. నాయకత్వం నుంచి కార్యకర్త స్థాయి వరకు సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, ప్రజల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి చొరవ చూపితేనే పార్టీపై నమ్మకం మరింత బలపడుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో చురుకైన కార్యాచరణ మొదలుపెట్టాలని వారు సూచించినట్లు వినికిడి. ప్రతి కార్యకర్త పార్టీ ప్రతినిధిగా ప్రజల్లో మెలగాలని, గతంలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కాంగ్రెస్ నాయకుడు దయానంద్, బిఆర్ఎస్ నాయకుడు సంద్ర కార్యకర్తలకు సూచించినట్లు తెలుస్తుంది. ఐక్యత, ప్రజలతో నేరుగా అనుసంధానం, చేసిన పనిని స్పష్టంగా చూపించడం మూడు అంశాలే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయాన్ని నిర్ధారిస్తాయని ఇద్దరు పెద్దలు చేసిన సూచనలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రెండు ప్రధాన పార్టీల నుండి వార్డులలో ఈసారి బలమైన నాయకులే బరిలో నిలిచేలా కనిపిస్తున్నారు. ప్రతిచోట పోటీ నువ్వా.. నేనా.. అన్నట్లు సాగేలా కనిపిస్తుండడం ఈసారి మున్సిపల్ ఎన్నికలను రక్త కట్టిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సు సద్వినియోగం చేసుకోండి



ఏ.డి.ఈ ప్రసాద్ బాబు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు మంగళవారం తెలియజేశారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు ఈనెల 8 గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచున్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్ పర్సన్ తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణు గోపాల చారి సెల్ నెంబర్ 871248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314, ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని, లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

# కల్లూరు మున్సిపాలిటీలో సర్వేల సందడి




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఆశావహులు ఆయా వార్డులకు చెందిన రాజకీయ నాయకులతో పాటు ప్రధాన పార్టీలు ఆయా వార్డుల పరిధిలో కొంతమంది వ్యక్తులతో సర్వేలు నిర్వహిస్తున్నారు. అధికారులు పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తుండగా మరోవైపు రాజకీయ పార్టీలు వారు సర్వేలు నిర్వహించుకుంటున్నారు. గెలుపు ఓటములపై పార్టీలు ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించుకుంటున్నారు. ప్రజా బలం ఆర్థిక బలం తో పాటు వ్యక్తిగతంగా ఎవరైతే బాగుంటుంది అనే అంశాలపై ఓటర్ల జాబితా తో జల్లెడబడుతూ అభిప్రాయాలను సర్వేలతో తెలుసుకుంటున్నారు. ఈ సర్వేల ద్వారా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామంటూ ప్రచారం జరుగుతుండటంతో కొందరు ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రధాన పార్టీలు విజేతలకే అవకాశం కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అంచనాలు సర్వేల ప్రకారం అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు విశ్వ ప్రయత్నం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈనెల 10వ తేదీన ముసాయిదా ప్రకటించనున్నడముతో 11వ తేదీన మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ప్రజల్లో అధికారులు లో చర్చ కొనసాగుతోంది. ఎన్నికలు ఖర్చుతో కూడుకున్నవి కావడంతో ఆశావాహులు ఆచితూచిగా ఆలోచనలు చేస్తున్నారు. మరి కొన్ని గ్రామాలలో ఆశావహులు ప్రధాన పార్టీలకు ఎవరికి ఏమి తెలియకుండా సొంతంగా రహస్యంగా సర్వే చేసుకుంటున్నారు. మరి కొన్ని గ్రామాలలో మాజీలు బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఎన్నికల్లో యువతీ యువకులు పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చర్చలు కొనసాగుతున్నది. మొదటిసారిగా జరిగే ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోటీ జరిగే అవకాశం ఉంది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**ప్రజాపక్షం/కామేపల్లి:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యాసించి, ఉన్నత స్థితికి ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ అన్నారు. మంగళవారం నెమలిపూరి తండా పాఠశాలను సందర్శించిన సందర్భంగా మూడవ తరగతి విద్యార్థుల యొక్క గణితం, ఆంగ్లం, తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల యొక్క ప్రగతిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. త్వరలో జరిగే ఎఫ్ఎల్ఎస్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని, అదే విధంగా ఈసిఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఎన్ వెంకన్న, సిఆర్పి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ సభ

-20న జాతీయ స్థాయి సెమినార్
-12న కవి సమ్మేళనం
-బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డి. రాజా
- ర్యాలీలు, సభలు, సమావేశాలతో విస్తృత ప్రచారం
-ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం




**ప్రజాపక్షం/ఖమ్మం :** చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం మీడియాతో హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జాతీయ స్థాయి సభ జరగడం ఇదే మొదటిసారి అని వందేళ్ల సిపిఐ సమర చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఖమ్మం ఎస్ఆర్అండ్‌బిజివిన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్‌హాల్‌లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిథ్యంవహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో గడిచిన నాలుగు రోజులుగా జీపుజాతాలు నిర్వహించామని ఎనిమిది అన్ని మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తొమ్మిదిన జిల్లా కేంద్రం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. 10 నుంచి 14 వరకు కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆయన తెలిపారు.

### 20న జాతీయ స్థాయి సెమినార్...

ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్‌కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జనరల్ సెక్రటరీ దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్పి జనరల్ సెక్రటరీ మనోజ్ భట్టాచార్య, ఏఐఎఫ్‌బి జనరల్ సెక్రటరీ జి. దేవరాజన్ తో పాటు వామపక్షాల నేతలు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు.

### 12న కవి సమ్మేళనం...

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను పురస్కరించుకుని జనవరి 12న స్థానిక డిపిఆర్‌సి భవనంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ కవులు సుద్దాల అశోక్ తేజ, కెవిఎల్ తో పాటు అభ్యుదయ కవులు ఖమ్మం జిల్లాకు చెందిన కవులందరిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించి రచనలను సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక కవితల సంకలనాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 17న జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ సబ్ కమిటీ సమావేశం అంతకు ముందు ప్రత్యేక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఐనే..

-సిపిఐ చారిత్రక సభను జయప్రదం చేయండి
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సిపిఐ శత వసంతాల ముగింపు సభను పురస్కరించుకొని అంబేద్కర్ సెంటర్ నందు ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఎన్నో పార్టీలు పుట్టాయని అలాగే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాదరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే, కార్మిక విద్యార్థి రైతు మహిళ వ్యవసాయ కార్మిక యువజన, అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలు నిర్వహించారు. ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుండి ప్రజల విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాథం, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజిత్, ఏఐటియూసి జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల శ్రమదానం

**ప్రజాపక్షం/పాల్వంచ :** విద్యార్థి దశ నుండే సేవాకార్యక్రమాలను అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ అన్నారు. గరిమెల్లపాడులోని నర్సరీలో మంగళవారం శ్రమదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీనికి పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసికి చెందిన 60 మంది విద్యార్థులు హాజరై శ్రమదానం నిర్వహించారు. ఈ సంధర్భంగా నర్సరీలో పెరిగిన మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. పద్మ, ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు, రెండవ యూనిట్ కో ఆర్డినేటర్ ఎన్. శ్రీదేవి, అధ్యాపకులు డి. రమేష్, విజయ ప్రసాద్, కోటగిరి రాంబాబు, ఎన్‌సిసి కో ఆర్డినేటర్ ధర్మారావు రాజ్ కుమార్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.




## యథేచ్ఛగా మట్టి తోలకాలు



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో యదేచ్ఛగా మట్టి తోలకాలు కొనసాగుతున్నాయి. గల్లీల్లో అధిక వేగంతో ట్రాక్టర్లు దూసుకుపోతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ ట్రాక్టర్లకు కనీసం నెంబర్ ప్లేట్లు కూడా లేకపోవడం గమనార్హం. మరికొందరు డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ట్రాక్టర్లపై డెక్కులు ఏర్పాటు చేసుకొని, చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, అక్రమ మట్టి తరలింపులపై చర్యలు తీసుకోవాలని, అలాగే ట్రాక్టర్ డ్రైవర్లపై కఠినంగా తనిఖీలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆకస్మికంగా పిహెచ్‌సి తనిఖీ



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** సమయపాలన పాటించి ప్రభుత్వఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ వైద్యులతో అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిహెచ్ సీని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు. వైద్యం తీసుకుంటున్న రోగులతో మాట్లాడుతూ వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మందుల కొరత రాకుండా తగిన ఏర్పాట్లు చూసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు చేయాలన్నారు. కుక్క కాటు, పాము కాటు, తేలు కాటుకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం ఆశ డే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ చొరవతో నూతన బోర్లు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** జగన్నాధపురం గ్రామ పంచాయితీలోని నల్లివారిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను సర్పంచ్ కుంజా వినోద్ స్థానిక ఎంఎల్ఏ జారె ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎంఎల్ఏ రెండు గ్రామాల్లో మంగళవారం బోర్లను వేయించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఇబ్రహీం, కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సింగరేణి మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కారేపల్లి:** టీయుడబ్ల్యూజే(ఐజేయూ)కారేపల్లి మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏపూరి లక్ష్మీ నారాయణ(ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి శ్రీనివాస్(మన తెలంగాణ), ఉపాధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వర్లు(వార్త), కోశాధికారిగా బానోత్ బాలు నాయక్(ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా తేళ్ల శ్రీనివాసరావు(ప్రజాజ్యోతి)లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తామని, సమస్యల సాధనే ప్రధాన ఎజెండాగా ముందుంటామన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు కందుల ప్రసాదరావు, ముక్క వెంకటేశ్వర్లు, బాదావత్ రాము, బానోత్ కళ్యాణ్, కేతిమాల సురేష్, ఆదెర్ల నాగరాజు, గుగులోత్ శివ నాయక్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాంకేతిక అక్షరాస్యతపై కళాజాతా



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ ద్వారా కళాజాత కార్యక్రమం యజ్ఞ నారాయణపురం గ్రామంలో మంగళవారం జరిగింది. బ్యాంకు ఖాతాదారులు ఆర్థికంగా బలపడేందుకు సాంకేతికంగా విజ్ఞానం పొందేందుకు బ్యాంకు సంక్షేమ పథకాలు, నగదు రహిత లావాదేవీలు, పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఫీల్డ్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ మాధవి, గ్రామ సమైక్య ఓబి సభ్యులు, కార్యదర్శి శ్రీనివాసరావు ఆశ, అంగన్వాడి, సిఎస్ పి గ్రామ ఖాతాదారులు స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తుళ్లూరు సత్యంకు ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** తుళ్లూరు పెద్ద సత్యంకు నేటికి ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నాడని సిపిఐ జాతీయసమితి సభ్యులు బాగం హేమంతరావు మండల పార్టీ కార్యదర్శి గడల భాస్కర్‌రావు అన్నారు.మండల పరిధిలోని తనికెళ్లలో మంగళవారం తుళ్లూరు సత్యం 19వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత పెద్ద సత్యం విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పార్టీ అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కష్టపడ్డారని కొనియాడారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని అన్నారు. కొణిజర్ల,

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**

చింతకాని, రఘునాథపాలెం మండలాల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలకు ధైర్యాన్ని నింపి ప్రోత్సహించేవాడని పేర్కొన్నారు. నాటి నాయకులైన రజబ్‌అలీ, గడల సీతారామయ్య, దొండపాటి వెంకయ్య, బొమ్మిశెట్టి నారాయణ, చావా వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటపతి, తాళ్లపల్లి రాములు తోపాటు అనేక మంది నాయకులతో కలిసి పార్టీని విస్తరించడంలో ఎనలేని కృషిచేశాడని అన్నారు. కొణిజర్ల మండలానికి ప్రథమ మండల అధ్యక్షుడిగా, జెడ్పీటిసిగా ప్రజలచేత ఎన్నికయ్యారని తెలిపారు. కొణపర్తి విష్ణుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, దొండపాటి రమేష్, పివిరావు, పాపగంటి సుధర్శన్, మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, పిన్నం పుల్లయ్య, పొట్లపల్లి సీతారాములు, గడల శ్రీనివాసరావు, కట్ల సత్యం, బాసా నాగరాజు, పసుమర్తి శంకర్రావు, బాణోత్ రామయ్య, బెజవాడ రాంబాబు, లేడిబోయిన సైదులు, సత్యం కుమారులు తుళ్లూరు ప్రసాద్, తుళ్లూరు మురళి, కోడలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం : కలెక్టర్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులకు కీలక పాత్ర ఉంటుందని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. పారిశుధ్య నిర్వహణ, గ్రామాల్లో పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పన్నుల వసూళ్లు, ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకు



ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

**-రూ. 7.3 లక్షల విలువైన బంగారం స్వాధీనం**
**-ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 7.3 లక్షల విలువైన 114 గ్రాముల బంగారు ఆభరణాలను, ఓ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఏసిపి రమణమూర్తి వివరాలు వెల్లడించారు. మంగళవారం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ఆటోలో ఉన్న వారు పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకున్నారు. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా ముదిగొండ మండలం ముత్తారం గ్రామానికి చెందిన లంజపల్లి శేఖర్, రఘునాథపాలెం మండలం రేగుల చలక గ్రామానికి చెందిన జంగ వెంకన్న లుగా గుర్తించారు. వారితో పాటు రేగులచలకకు చెందిన కొరకొప్పుల నవీన్‌తో కలిసి ఇటీవల కోయచలక గ్రామానికి చెందిన తెల్లబోయిన రాంబాబు నివాసంలో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇంట్లోకి చొరబడి బీరువాను పగులకొట్టి రూ. 7,30,740 విలువైన 114 గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు విచారణలో తేలిందన్నారు. శేఖర్‌పై గతంలో వైరా, ఖమ్మం రూరల్, జగ్గయ్యపేటలో కేసులు ఉన్నాయన్నారు. శేఖర్, వెంకన్నలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఏసిపి తెలిపారు. నవీన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల నుంచి 114 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన సిఐ ఉస్మాన్‌షరీఫ్, ఎస్ఐలు నరేష్, తేజేశ్వర్‌రెడ్డి, సిబ్బందిని సిపి సునీల్ దత్, ఏసిపి రమణమూర్తి లు అభినందించారు.

# మిత్రషోరూం మూసివేత

**- 140 మంది ఉద్యోగులు, కార్మికులు ధర్నా**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్ద తండలోని మిత్రషోరూం ఎదుట 140మంది కార్మికులు, ఉద్యోగులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా షోరూమ్‌ను మూసివేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత మూడు నెలలుగా తమ జీతాల నుంచి పీఎఫ్ నగదు కట్ చేస్తున్నప్పటికీ, కంపెనీ పీఎఫ్ ఖాతాలో జమ కావడం లేదని ఆరోపించారు. కంపెనీ బ్యాంకులకు కోట్ల రూపాయలు బాకీ ఉండటంతో బ్యాంకు అధికారుల నోటీసులు అంటించారని, అయినప్పటికీ ఇప్పటివరకు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. మూడు నెలలుగా జీతాలు, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను నడిరోడ్డుపై పడేశారన్నారు. ఈ నేపథ్యంలో తమ జీవితాలు, కుటుంబాలు రోడ్డున పడ్డాయని కన్నీటి పర్యంతమయ్యారు. కాగా సిఐటియు ఆధ్వర్యంలో అండగా నిలిచారు. తొలగింపు నిలిపివేయాలని వెంటనే వారిని పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్మికులు, ఉద్యోగులతో కలిసి డిసియల్ విజయభాస్కర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐటియు రాష్ట్ర కార్యదర్శి బల్లగు మధు, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్లపల్లి మోహన్ రావు, షోరూం ఉద్యోగులు నాగశ్రీనివాసు, వెంకటేశ్వరరావు, శుక్రపాప, బరద్వాజు, జాహ్నవి, కృష్ణ, నవీన్, రజిత, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తగూడెంలో పశు వైద్య శిబిరం

**- ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గోపాల మిత్ర పశు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. దీనిని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైర హరినాథ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా 58పశువులకు చూడి పరీక్షలు, 20దూడలకు నట్టల మందు, 22పశువులకు సాధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గోనె భూజంగరెడ్డి, పశు వైద్యాధికారి అనంతు హరీష్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వేల్పుల నాగేశ్వరరావు, పశు వైద్య సిబ్బంది రవికుమార్, ఖాజా, పాషా, హుస్సేన్, అలా, వినయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/కొణిజర్ల:** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల వాల్‌పోస్టర్ మంగళవారం విడుదల చేశారు. కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో మంగళవారం రోజు శతాబ్ది ఉత్సవాల పోస్టర్ సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ పార్టీ 100 సంవత్సరాల వేడుక సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇటువంటి చారిత్రాత్మకమైన సందర్భం పార్టీలో మరో వంద సంవత్సరాలు గాను వస్తుందని, ఇప్పుడున్న యువతరానికి ఇదొక చారిత్రాత్మక సందర్భంగా ఉంటుందని అన్నారు. పేదల కోసం కష్టజీవుల కోసం వారి తరపున పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ విషయాన్ని ఏ నాయకులు కూడా విస్మరించలేనిదని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, దొండపాటి రమేష్, మండల పార్టీ కార్యదర్శి గడల భాస్కర్‌రావు, పివి.రావు, పాపగంటి సుదర్శన్, మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కె.విష్ణుమూర్తి, గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మేకల మల్లికార్జున్, గడల చిన్న సూర్యనారాయణ, పెదమల్ల సత్యం, పెద్ద కుమారుడు తుళ్లూరు ప్రసాద్, చిన్న కుమారుడు, కోడలు, తుళ్లూరు మురళి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ నెలవారి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి పని చేస్తున్నవి లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీ విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్‌సి చేపట్టుటకు కావాల్సిన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎంఏ రాజు, ఆర్ అండ్‌బి డిఈ ఇ. లకన్‌నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్అండ్‌బి ఏఈ లలిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కార్డు కలిగిన ప్రతిఒక్కరికి పని కల్పిస్తాం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో ఉపాధిహామీ పథకం కార్డుల లబ్ధిదారులందరికీ పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తల్లాడ నూతన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) పేర్కొన్నారు. మంగళవారం తల్లాడలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో 1872పైగా ఉపాధి హామీ కార్డుల లబ్ధిదారులు ఉన్నారని, వారందరికీ పని కల్పిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 672మంది లబ్ధిదారులే పనిచేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, మిగితా వారికి కూడా పని కల్పిస్తామన్నారు. అదేవిధంగా పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. వీధిలైట్లు, తాగునీరు, కోతుల నివారణ, డ్రైనేజి తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పరిష్కరిస్తానని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఈఓ కృష్ణారావు, వార్డు మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మధిర మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. మధిర మండలంలోని 115మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీకి గ్రామీణ ప్రజలే బలం

-గిరిజనులకు పోడు పట్టాల కోసం కొట్లాడింది, కొట్లాడేది సిపిఐనే..
-సిపిఐ జాతీయ వందేళ్ల ముగింపు ఉత్సవాలను ఆతిథ్యమిస్తున్నాం
-ఎన్నో పార్టీలు పుట్టాయి కాలగర్భంలో కలిసిపోయాయి
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా






**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రజా హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న పార్టీ ఒక్క సిపిఐ పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం సిపిఐ ప్రచార జాతలో భాగంగా మండల పరిధిలోని మాదారం నుండి ములకలపల్లి ప్రధాన సెంటర్ వరకు సిపిఐ పార్టీ కార్యకర్తలు సుమారు 100 బైకులతో భారీ ర్యాలీతో ప్రచార జాతా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఎన్నో పార్టీలు పుట్టాయని అలాగే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాదరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే, కార్మిక విద్యార్థి రైతు మహిళ వ్యవసాయ కార్మిక యువజన, అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలు నిర్వహించారు. ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుండి ప్రజల విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మి, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్, ములకలపల్లి సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, ములకలపల్లి సిపిఐ పార్టీ ఉపసర్పంచ్ పువ్వాల లలితారావు, మూక మామిడి ఉపసర్పంచ్ కుర్సం సీతమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి, మాజీ ఎంపిటిసి కొర్రి భద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బర్, వార్డు మెంబర్లు వాంకుడోత్ వీరు, గడ్డం లలిత, వెంకటమ్మ, నల్లి వీరమ్మ, మంగిని దేవుసింగ్, మిరియాల వెంకన్న, రాచూరి రవీంద్ర, సిపిఐ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని యువతి ఆత్మహత్య

-ఓ యువకుడు వేధింపులే కారణమంటున్న తల్లిదండ్రులు





**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో ప్రేమ ఆత్మహత్యపై న్యాయం చేయాలనీ ప్రేమించిన యువకుడు ఇంటి ముందు ధర్నా నిర్వహించిన సంఘటన చోటు చేసుకుంది. అశ్వాపురానికి చెందిన కనుకు సరస్వతి(21)హైదరాబాదులో ప్రైవేటు హాస్టల్‌లో నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తుందని ఆదివారం మధ్యాహ్నం సమయంలో హాస్టల్‌లో ఉరి వేసుకొని చనిపోయిందని మీర్‌పేట పరిధిలోని పోలీస్ స్టేషన్ నుంచి మాకు ఫోన్ వచ్చిందని మృతురాలి తల్లిదండ్రులు చెప్తున్నారు. తల్లిదండ్రులు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురంలోని కనుకు నరసింహారావు కుమార్తె కనుకు సరస్వతి హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ హాస్టల్‌లో నివసిస్తూ ప్రైవేటు జాబ్ చేస్తుందని, నూతన సంవత్సరం సందర్భంగా ఇంటికి వచ్చి తిరిగి శనివారం వెళ్లిందని ఆదివారం ఉదయం కూడా మాతో ఫోన్లో మాట్లాడిందని సాయంత్రానికే సరస్వతి ఉరి వేసుకుని చనిపోయిందని తోటి స్నేహితులు, మీర్‌పేట పరిధిలోని పోలీసులు సమాచారం అందించారని అన్నారు. సమాచారం అందుకున్న మేము వెంటనే హైదరాబాద్‌లోని మీర్‌పేట పరిధిలో పోలీస్ స్టేషన్‌కు వెళ్ళగా వారు మా అమ్మాయి మృతదేహాన్ని ఉస్మానియాలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచారని, మేము వెళ్లిన వెంటనే మా యొక్క అనుమతితో పోస్ట్ మార్టం నిర్వహించి అనుమానస్పదంగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని మా చేతులకు అప్పగించారని అప్పటిదాకా నవ్వుతూ మాతో మాట్లాడిన మా కుమార్తె ఇలా చనిపోతుందని ఊహించలేదన్నారు. వారి రెండో కుమార్తె మాట్లాడుతూ చినిపోయిన రోజు నందకిషోర్ అనే యువకుడు నుండి తనకి కాల్ వచ్చిందని మీ అక్క చనిపోతానని నాతో చెప్పిందని మా అక్క చనిపోవడం ఏమిటి నీతో ఎందుకు చెప్పిందని తనని అడిగానని ఒక వేళ డౌటు ఉంటే తనతో పాటు ఉన్న స్నేహితురాలికి కాల్ చేయమని అంటే వెంటనే తన ఫోన్ కట్ చేసి తన అక్కకు కాల్ చేయగా స్పందన లేకపోతే వెంటనే అక్క స్నేహితురాలకు కాల్ చేయగా మీ అక్క ఉరి వేసుకొని చనిపోయిందని ఆమె చెప్పడంతో నమ్మకం కుదరక వీడియో కాల్ చేయమని చెప్పగా వారెవరు స్పందించలేదని అన్నారు. వెంటనే తన ఫోన్‌కు నేను విన్నది నిజమేనా అని ఒక మెసేజ్ నంద కిషోర్‌అనే యువకుడు పెట్టాడని చెప్పడం జరిగింది. ఈ సంఘటనలో నందకిషోర్ అనే యువకుడికి తన కుమార్తెకు ప్రేమ అనే సంబంధం ఉందని ఖచ్చితంగా నా కూతురు చనిపోవడానికి కారణం కచ్చితంగా నా కూతురికి న్యాయం జరగాలని ఆ యువకుడికి శిక్ష వేయాలని వారి ఇంటి ముందు తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు.

### న్యాయం చేయాలని ప్రధాన రహదారిపై బంధువుల ధర్నా..

కనుకు సరస్వతి ఆత్మహత్య చేసుకుని చనిపోవడం చాలా బాధకరమైన విషయమని, చదువులో చురుగ్గా ఉన్న అమ్మాచయి తల్లిదండ్రుల పోషణకై ఉద్యోగం చేస్తూ హైదరాబాదులో నివసిస్తుండగా నందకిషోర్ అనే యువకుడు ప్రేమించి వలలో వేసుకొని అమ్మాయిని మోసపూరితమైన మాటలతో వేధించడం వల్లే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని బంధువుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని ధర్నాలు నిలిపివేసి వాహనాలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పోలీసులు చూశారు.

### కుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా..

ఆత్మహత్య చేసుకున్న కనుకు సరస్వతికి న్యాయం చేయాలని కుల సంఘాల ఆధ్వర్యంలో కూడా ఆ యువకుడు ఇంటి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.

# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

- విక్రయించినా, నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు
- ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్




**ప్రజాపక్షం/భద్రాచలం :** సంక్రాంతి పండుగ వేళ నిషేదిత చైనీస్ మాంజా విక్రయాలు, వాడకంపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పక్షుల స్వేచ్ఛకు, అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకర మాంజాను ఎవరైనా విక్రయించినా, నిల్వ ఉంచినా ఉపేక్షించేది లేదన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపై తక్షణమే క్రిమినలు కేసులు నమోదు చేసి చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ అది ఇతురల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని, మరో ప్రక్క పర్యావరణానికి తీవ్ర హాని కరమని చెప్పారు. గాలిపటాల విక్రయ కేంద్రాలు, దుకాణాలు, అనుమానిత గోదాముల్లో స్థానిక పోలీసులతో ఆకస్మిక దాడులు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా నిషేదిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, పార్సిల్ సర్వీసులపై నిఘా పెంచామని చెప్పారు.

# సిపిఐ వందేళ్ల పండుగను జయప్రదం చేయండి

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కామేపల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మం నగరంలో ఈనెల 18న జరగనున్న సిపిఐ వందేళ్ల పండుగను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జిమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కామేపల్లి, ఊటుకూరు, తాళ్లగూడెం, మద్రిగూడెం, కొత్త లింగాల, పండితాపురం గ్రామాల్లో సిపిఐ జీప్ జాత కొనసాగింది. సిపిఐ జీపు జాతకు కామేపల్లి మండల సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, ఏపూరి లతా దేవి, జిల్లా నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటకృష్ణ, బండి శ్రీను, వీరస్వామి, కేశగాని తిరుపయ్య, దుంపటి వీరయ్య, అమరబోయిన తిరుపయ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని పైచదువులకు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/పాల్వంచ :** సిపిఐ పాల్వంచ పట్టణ కార్యదర్శి, పెద్దమ్మతల్లిగుడి ధర్మకర్తల మండల సబ్యులు అడుసుమిల్లి సాయిబాబ తన అత్తామామలు వెంపటి నరసింహారావు, అనసూయమ్మల జ్ఞాపకార్థం ఓ విద్యార్థి చదువుల కోసం రూ. 10,000/లు చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. పట్టణ పరిధి రామ్‌నగర్‌కు చెందిన పేద కుటుంబానికి రత్నామౌనికి బిటెక్ మూడవ సంవత్సరం చదువుకొంటున్నది. ఆమె చదువుల కోసం ప్రతీ సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్న సాయిబాబ రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థుల చదువు కోసం ప్రోత్సాహాన్ని అందించాలని శేఖర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శనగారపు శ్రీనివాసరావు, మరహరి నాగేశ్వరరావు, వనపర్ల జకరయ్య, కొమ్మవరపు ఆదామ్, కిరాణం రాంబాబు, రామాచారి, గాలి పద్మ, భాను, కమల్ పాల్గొన్నారు.

# విద్యార్థుల అల్పాహారానికి వితరణ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండలంలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం పూట అల్పాహారం అందించుటకు ఇదే గ్రామానికి చెందిన బత్తుల రామకృష్ణ, శ్రీలత దంపతులు 5వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందించారు. అనంతరం నెల్లిపాక బంజర సర్పంచ్ మంద్రు రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మహేశ్వరరావు, మయాజీ సర్పంచ్ జి వెంకటరమణ, ఉపాధ్యాయులు రాంబాబు, శంకర్, శ్రీనివాసరావు, మున్నలాల్, మంగయ్య పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ఉచిత శిక్షణను అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే వెంకటరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సం.లు కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. సర్వేయర్, కనస్ట్రక్షన్, ఎలక్ట్రీషన్, ప్లంబర్ జనరల్, పెయింటర్, డెకరేటర్ వంటి వాటిపై 90 రోజుల పాటు శిక్షణను అందించి నూటికి నూరు శాతం ఉపాధి కల్పిస్తామన్నారు. సర్వేయర్‌కు ఇంటర్ పాస్, ఐటిఐ పాసై ఉండాలని, కనస్ట్రక్షన్, ఎలక్ట్రీషన్‌కు పదో తరగతి ఆ పైన, మిగతా వాటికి 7వ తరగతి ఆ పై చదువులున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత యూనిఫాం, షూ, హెల్మెట్, స్టేషనరీ ఇస్తారని, శిక్షణ అనంతరం న్యాక్ సర్టిఫికెట్ ఇస్తారని, ఉచిత భోజనంతో పాటు హాస్టర్ సదుపాయం ఉంటుందని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, పూర్తి వివరాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం రోడ్, సుదిమళ్ల, ఇల్లెందు, 9849248650,98074674319 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 9వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

**ప్రజాపక్షం/భద్రాచలం :** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిరసన తెలుపుతున్న మాల మహానాడు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్‌రాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏడు శాతం మాలలకు రిజర్వేషన్ కావాలని నాయకులు ప్రెస్ మీట్ పెడుతుంటే అ ప్రజాస్వామికంగా ప్రభుత్వం అరెస్టు చేయడం ఎంత వరకు సరైందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీని మాలలే భూజాన వేసుకుని గెలిపించారనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రిజర్వేషన్లలో మాలలకు అన్యాయం జరిగిందని, ఏడు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సిపిఐ ప్రచారజాతాకు విశేష స్పందన



**- నాల్గో రోజు అట్టహాసంగా కొనసాగిన జాతా**
**- నేడు సుజాతనగర్‌లో ముగింపు**
**- హాజరుకానున్న ఎంఎల్‌ఏ కూనంనేని**
**- పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా నేతృత్వంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రచారజాత మంగళవారానికి నాల్గో రోజుకు చేరుకుంది. ములకలపల్లి మండల కేంద్రం నుండి ప్రారంభమైన ఈ జాత దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల మీదుగా సాగి ముగిసింది. ఈ ప్రచార జాతాకు ఆయా మండలాల వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుండగా, మోటార్ సైకిల్ ర్యాలీలు, ఎర్రజెండా రెపరెపలు ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తున్నాయి. బుధవారం చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్, కొత్తగూడెం మండలంలోని రామవరం, జూలూరుపాడు, సుజాతనగర్ మండలాల్లో కొనసాగనుంది. సుజాతనగర్ మండలంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు ప్రచార జాత ముగింపు కార్యక్రమానికి హాజరు కానున్నారు.

### పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే...

నాటి నుండి నేటి వరకు పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ప్రచారం జాత రథ సారధిగా ఉన్న ఆయన మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో కొనసాగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతో మమేకమై ఉందని చెప్పారు. జమీందారు, భూ స్వాముల పెత్తందారీ విధానాలను తిప్పికొట్టి వేలాది ఎకరాల భూములను పేదకు పంచిన చరిత్ర సిపిఐది అన్నారు. కార్మికులు,కర్షకులు, పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటాలు చేసిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. ఈ నూరేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టనష్టాలను చవిచూడటంతో పాటు ఎందరో యువ కిషోరాలు ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు. పదవులున్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాటాలు చేసే సిపిఐ మరో వందేళ్లు కూడా ప్రజా క్షేత్రంలో పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. కమ్యూనిస్టులే లేరు వారి పనైపోయిందంటూ ఊక దంపుడు ప్రసంగాలు చేస్తూ దిగజారుడు మాటలు మాట్లాడిన వారికి ఈ నూరేళ్ల వేడుక కనువిప్పు కావాలన్నారు. ఈనెల 18న ఖమ్మం కేంద్రంగా ఐదు లక్షల మందితో సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరగనుందని, ఎన్నో రాజకీయ పార్టీలు పుట్టి కాలగర్భంలో కలిసిపోయాయని, కానీ సిపిఐ ఎరుపెక్కిన ఉత్సాహంతో జరుపుకుంటున్న శత వంసతాల ముగింపు వేడుక దేశ రాజకీయ చరిత్రలో ఆ మైలురాయిగా మిగిలిపోతుందన్నారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని, భారత గడ్డపై సిపిఐ వందేళ్ల ఉత్సవంలో అంతా భాగస్వాములై భవిష్యత్ పోరాటాలకు సరికొత్త నాంధి పలకాలని అన్నారు. ఈ ప్రచార జాత వెంట సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్‌డి సలీం, మున్నా లక్ష్మీ కుమారి, వేల్పుల మల్లిఖార్జున్, వర్క అజిత్, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ నాయకులు ఉయికే నారాయణ, బొర్రా కేశవులు, రామకృష్ణ, విజయ్, ధర్మ, మణికంఠతో పాటు ఆయా మండలాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే : సాబీర్ పాషా

**ప్రజాపక్షం/చంద్రుగొండ:**పేదల పక్షాన పోరాటాలు జరిపేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. మంగళవారం ముందుగా సీతాయిగూడెంలో జెండాను ఆయన ఆవిష్కరించారు. చంద్రుగొండ మండలం సీతాయిగూడెం, చంద్రుగొండ గ్రామాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఎన్నో పార్టీలు పుట్టాయని అలాగే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాదరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు మున్నా లక్ష్మీకుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరాళ్ల రమేష్, సిపిఐ జిల్లా సమితి



సభ్యులు గార్లపాటి రామనాథం, సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజిత్, సిపిఐ జిల్లా నాయకులు గార్లపాటి రామనాథం, జడ శ్రీను, ఆంజనేయులు, సర్పంచ్ రామలక్ష్మీయ్య, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..



**18న జరిగే సభను జయప్రదం చేయండి**
**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి**

**ప్రజాపక్షం/ ఏన్కూరు :** అధికారం ఉన్నా లేకపోయినా పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తెలిపారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే శత వసంతాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఐ ఆధ్వర్యంలో శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ సత్తుపల్లిలో ప్రారంభమైన ప్రచారజాతా మంగళవారం ఏన్కూరు మండలానికి చేరింది. ఈ సందర్భంగా మండల సమితి ఆధ్వర్యంలో జాతాకు స్వాగతం పలికారు. ఏన్కూరు ప్రధాన కూడలిలో జరిగిన సమావేశంలో జమ్ముల మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర గల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు సాగించి అనేక హక్కులను సాధించడమే కాకుండా చట్టసభల్లో పలు సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేసిందన్నారు. దేశంలో భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి చట్టాలు రావడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారు. దేశం కోసం అనేక కమ్యూనిస్టులు త్యాగాలు చేశారన్నారు. జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని దీనికి దేశ విదేశాల నుంచి ప్రముఖులు రానున్నారన్నారు. ఈ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు, సీతామహలక్ష్మి, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్, జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం, తెప్పల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దోజు శ్రవణ్, మండల సహాయ కార్యదర్శి బానోత్ రాంబాబు, మాదినేని వెంకన్న, పొన్నం రాంబాబు, బోగినబోయిన నాగేశ్వరరావు, మంకెన కృష్ణ, రమేష్, నర్సయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### రఘునాథపాలెం మండలంలో :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా మంగళవారం రఘునాథపాలెం మండలంలో సాగింది. ప్రచార జాతాకు మండల నాయకులు స్వాగతం పలికారు. మండల పరిధిలోని బూడిదంపాడు, మంచుకొండ, ఈర్లపుడి, పంగిడి, చింతగుర్తి, రఘునాథపాలెం లో ఈ జాతా సాగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఐ శత వసంతాల సందర్భంగా 18న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామ గ్రామాన ప్రచార జాతా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సందేశాన్ని ఇస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్ల ఎన్నో హక్కులు, సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. 18న జరిగే బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## శతాబ్ది ఉత్సవాలకు రూ. 25వేల విరాళం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని 18న జరగనున్న బహిరంగ సభకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు రూ. 25వేలు విరళాన్ని సిపిఐ నాయకులకు అందజేశారు. మంగళవారం సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులను కలిసి విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సింగరేణి వర్కర్స్ యూనియన్ నాయకులు మిరియాల రంగయ్య, పి. కోటేశ్వరరావు, టి. సీతారాములు, ఆర్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ



**ప్రజాపక్షం/మధిర :** మండలంలోని దెందు కూరు పిహెచ్‌సి నందు వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ద్వారా అందించే ఆశా కార్యకర్తల విధి నిర్వహణలో ధరించే వైట్ అండ్ బ్లూ కలర్ యూనిఫామ్‌ను పిహెచ్‌సిలో ఆశాడే నిర్వహించిన కార్యకర్తలకు ఒక్కొక్కరికి రెండుశారీలు అందించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వీరాజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యశాఖ ద్వారా అందించే సంపూర్ణ ఆరోగ్య సేవలు గురించి రివ్యూ నిర్వహించి విధినిర్వహణలో ప్రతి ఆరోగ్య సిబ్బంది సమగ్ర ఆరోగ్య సేవలు టార్గెట్ అచీవ్మెంట్ పూర్తి చేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెండవ డాక్టర్ చెరుకూరి దివ్యశృతి, హెచ్ఇఓ ఎస్.గోవింద్, హెల్త్ సూపర్ వైజర్లు సుబ్బలక్ష్మి, సరోజినిదేవి, కొండయ్య, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఐకెపి బల్డింగ్‌కై సర్పంచ్‌కు వినతి



**ప్రజాపక్షం/ తల్లాడ :** అన్నారుగూడెంలో స్వయం సహాయక సేవ సంఘాల( డ్వాక్రా గ్రూపులకు) పాలన సౌలభ్యం కోసం ఐకెపి బిల్డింగ్ సముదాయాన్ని ఏర్పాటు చేయాలని తల్లాడ ఎపిఎం రవికుమార్ సంబంధిత క్లస్టర్ సిసి సాయమ్మతో కలిసి సర్పంచ్ గోర్ల ప్రభాకర్‌కు మంగళవారం ఆ మేరకు వినతిపత్రం అందచేశారు.గ్రామంలో స్వయం సహాయక సేవ సంఘాలు ఎక్కువ మొత్తంలో ఉండటంచేత అందరికి అందుబాటులో ఉండేందుకు ఇంటిగ్రేటెడ్ ఐకెపి బిల్డింగ్ సముదాయం ఆవశ్యకత ఎంతో ఉందని, తద్వారా పాలన విధానం సులభతరం అవుతుందని ఈ సందర్భంగా వారు సర్పంచ్‌కు వివరించారు. అందుకు సర్పంచ్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, క్లస్టర్ సిసి సాయమ్మ, గ్రామ దీపికలు, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, స్వయం సహాయక సేవా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబుల సీతారామిరెడ్డి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం లక్ష్మీపురం మాజీ గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి తల్లి రామకోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎఎంసి చైర్మన్ ధూపాటి భద్రరాజు మంగళవారం లక్ష్మీపురంలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తరెడ్డి, ఎక్కిరాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడు గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి నూతనంగా ఎన్నికైన సుబ్లేడు గ్రామ సర్పంచ్ సంఘబత్తుల స్వాతి సుమన్‌రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం సుబ్లేడు గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి సూచనల మేరకు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి పలు కాలనీల్లో ముళ్ల పొదలను తొలగించి గుంటలను పూడ్చటం జరిగిందని వారు తెలిపారు. బిటి రోడ్డు నిర్మాణానికి అతిత్వరలో పనులు ప్రారంభిస్తామని గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి సూచనలతో సుబ్లేడు గ్రామపంచాయతీ పాలక వర్గం సమన్వయంతో సమగ్ర గామ అభివృద్ధికి పాటుపడతామని వారు తెలిపారు. గ్రామస్తులంతా సుబ్లేడు గ్రామపంచాయతీ పాలకవర్గానికి సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు ప్రజలను కోరారు.